జనం కోసం..
అక్షర సమరం

# ఇదీ సంగతి



■ సంపుటి : 3 సంచిక : 232 I 23 ఏప్రిల్ 20225 I హైదరాబాద్ I బుధవారం I 4 పేజీలు ■

# ఐదేళ్లుగా అదే పని!



- మహిళలు స్నానం చేస్తుండగా ఫొటోలు, వీడియోలు
- ఆలస్యంగా వెలుగులోకి
- పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు

**(సయ్యద్ మొబిన్, ఇదీసంగతి ప్రతినిధి) :**

మహిళలపై జరుగుతున్న వేధింపులు, నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వీటికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. బహిరంగ ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రదేశాల్లో మహిళలపై ఆకృత్యాలు జరుపుతున్న ఘటనలను, నేరాలకు పాల్పడడాన్ని గమనించవచ్చు. కానీ ఇప్పుడు అనూహ్యంగా వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘించే ఘటన ఏకంగా నివాస ప్రాంతాల్లోనే చోటు చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్లోని మధురానగర్‌లో చోటు చేసుకుంది. స్థానిక కమ్యూనిటీ హాల్‌లో కొన్ని సంవత్సరాలుగా ఒక కుటుంబం విధులు నిర్వహిస్తూ అక్కడే నివసిస్తోంది. ఆ కుటుంబానికి చెందిన యువతి సమీపంలోని చీరల షాప్‌లో సేల్స్‌గర్ల్‌గా పనిచేస్తోంది. ఆమె విధులకు వెళ్లే ముందు స్నానం చేసేందుకు వాష్ రూం కి వెళ్లింది. అక్కడ సబ్బు కోసం వెతుకుతుండగా ఆమెకు అకస్మాత్తుగా మొబైల్ ఫోన్ తగిలింది. భయాందోళనకు గురైన ఆమె వెంటనే దుస్తులు ధరించి బయటకు వచ్చి చూసేసరికి.. అక్కడే ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్న 'వై. మరియా లి కుమార్' స్నానం గది పక్కన దాక్కుని కనిపించాడు. వెంటనే ఆమె ఈ విషయం తన భర్తకు తెలియజేయగా.. అతను వచ్చి



నిందితుడిని పట్టుకునే ప్రయత్నం చేశాడు. అయితే మరియాలి అప్పటికే తన మొబైల్‌తో అక్కడి నుంచి ప రార య్యాడు. బాధితురాలు సంఘటన వివరాలను సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డికి తెలియజేయగా.. వారు మరియాలిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గత ఐదేళ్లుగా మహిళలు స్నానం చేసే సమయంలో ఫొటోలు, వీడియో లు తీస్తూ వారిని వేధిస్తున్నని విచారణలో అంగీకరించాడు. తన మొబైల్‌లో ఉన్న డేటాను తానే తొలగించానని ఒప్పుకున్నాడు. డిజిటల్ ఫోరెన్సిక్ సహాయంతో పోలీసులు మిగతా వివరాల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

హైదరాబాద్ వంటి మహానగరంలో నడిబొడ్డున కూడా ఈ తరహా ఘటనలు జరగడం మహిళల భద్రతపై అనుమానాలను లేవనెత్తుతోంది. నివాస ప్రాంతాలు, కమ్యూనిటీ హాల్‌లు, బాత్‌రూమ్‌లు వంటి ప్రైవేట్ ప్రదేశాల వద్ద సీసీ కెమెరాలు, భద్రతా ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.

# వీడు బ్రాండెడ్ దొంగ..

**(సయ్యద్ మొబిన్, ఇదీసంగతి ప్రతినిధి) :**

జనగామ జిల్లా చిలుపూరు మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన చందులాల్ అనే యువకుడు హనుమకొండలోని గోపాలపురంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. అతనికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో తన స్నేహితుడి లాగిన్ ఐడీతో జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ సంస్థల్లో పనిచేస్తున్నాడు. జలసాలకు అలవాటు పడిన ఈ యువకుడు బైక్స్ చోరీలకు ప్లాన్ వేశాడు. కేవలం స్ప్లెండర్, ఫ్యాషన్ ప్లస్ వాహనాలను మాత్రమే వీడు చోరీ చేశాడు. మిగతావి ఏవి వీడికి నచ్చవు. ఆ వాహనాలు ఎక్కడ కనబడితే అక్కడ మాయం చేసేవాడు. ఏడాది వ్యవధి లో 18బైకులు చోరీ చేశాడు. వాటిలో కొన్ని వాహనాలు తన ఇంట్లో దాచుకొని మరి కొన్ని వాహనాలను తన ఖర్చుల కోసం తక్కువ ధరకు అమ్మేశాడు. వరంగల్, హైదరాబాద్, రాజకొండ పోలీస్ కమిషనరేట్లతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కూడా ఇతనిపై చోరీ కేసులు నమోదయ్యాయి. చాకచక్యంగా పట్టుకున్న హసన్ పర్తి పోలీసులు ఇతన్ని చోరీల గుట్టుమట్టు రట్టు చేశారు.